పందిరి సాగు.. లాభాలు బాగు

గొల్లపల్లిలో శాశ్వత పందిరిపై సాగు చేస్తున్న బీర తోట

- గొల్లపల్లి మండలంలో శాశ్వత పందిళ్లు, నిలువు కర్రలపై సాగు చేస్తున్న రైతులు

గొల్లపల్లి, ఫిబ్రవరి 2: గొల్లపల్లి మండలం గొల్లపల్లి, వెంగళాపూర్, శ్రీరాములపల్లి, బొంకూర్ గ్రామాల రైతులు శాశ్వత పందిళ్లు వేసి, వెదురు కర్రలు పాతి తీగ జాతి కూరగాయలైన బీర, కాకర సాగు చేస్తూ లాభాలు సాధిస్తున్నారు. బీర, కాకర సాగు చేయడానికి శాశ్వత పందిరి ఉన్న రైతులకు సుమారు రూ 1.20 లక్షలు ఖర్చు అవుతుండగా, పందిరి లేని రైతులు నిలువు కర్రలు పాతి వాటిపై సాగు చేస్తుంటారు. వారికి ఎకరాకు రూ. 1.60 లక్షలు ఖర్చు అవుతుంది. కాగా, ఎకరానికి బీర, కాకర దిగుబడి సుమారు 10–12 టన్నులు వస్తది. ఎకరాకు సుమారు రూ. 4 నుంచి రూ. 6 లక్షల వరకు ఆదాయం వస్తుండగా, ఖర్చులు పోనూ రూ. 2 నుంచి రూ. 4 లక్షల వరకు మిగులుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు.

మూడేళ్లుగా కూరగాయలు సాగు చేస్తున్నా

మూడేళ్లుగా కూరగాయలు సాగు చేస్తున్నా. రెండెకరాల్లో బీర, కాకర, టమాట పండిస్తున్నా. 20 గుంటల్లో వెదురు కర్రలు పాతి వాటిపై బీర సాగు చేస్తున్నా. మార్కెట్‌లో బీర కాయలకు ఎప్పుడు ధర తగ్గలేదు. ప్రస్తుతం మార్కెట్‌లో బీరకాయలు కిలో రూ. 70 పలుకుతున్నది. 20 గుంటల్లో ఆరు టన్నుల దిగుబడి వస్తుంది. రోజూ బీర కాయలతో పాటు కాకర, టమాటను ఆటోలో జగిత్యాల మార్కెట్‌కు తీసుకెళ్తా. నేరుగా వ్యాపారులకే విక్రయిస్తా. 20 గుంటల భూమిలో ధర కలిసొస్తే 4 నెలల్లో రూ. 2 లక్షలు సంపాదిస్తా. ఇతర పంటల కంటే కూరగాయల సాగు బాగుంది.

-కోండ్ర గంగా రెడ్డి, వెంగళాపూర్

శాశ్వత పందిరిపై బీర సాగు చేస్తున్నా

నాలుగేళ్ల కిందట సిమెంట్ స్తంభాలతో రెండేకరాల్లో శాశ్వత పందిరి ఏర్పాటు చేశాం. పందిరిపై సాగు చేసిన బీర కాయలు పొడవుగా ఉండడంతో మార్కెట్‌లో డిమాండ్ ఉంటది. ఎకరంలో సాగు చేసిన. పది టన్నుల కంటే ఎక్కువ దిగుబడి వస్తది. సుమారు రూ. 5 లక్షల వరకు ఆదాయం వస్తుందని ఆశిస్తున్నా. -ముస్కు పావని, గొల్లపల్లి

తెలంగాణను విస్మరించిన కేంద్రం

సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

- బడ్జెట్‌లో రాష్ట్రానికి ఇచ్చింది గుండు సున్న
- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 2: బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్, కండ్లపల్లి, హైదర్‌పల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమన్వయ సమావేశాల్లో ఆమె మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లా ఉందన్నారు. తెలంగాణ నుంచి రెండు జాతీయ పార్టీలకు చెందిన 16 మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తెచ్చింది గుండు సున్న అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ప్రశ్నించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని, నిరుత్సాహపడవద్దని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రూరల్ మండలాధ్యక్షుడు ఆనందరావు, నాయకులు గంగారెడ్డి, రాజన్న, అంజయ్య, కోల గంగారావు, ప్రభాకర్ రావు, ఆదిరెడ్డి, దుబ్బవ్వ, కవిత, పద్మ, మమత, పుష్ప, యూత్ నాయకులు హరీశ్, రాజేశ్, సాయి, మహేందర్, అజయ్, నరేశ్, రవి, బీఆర్ఎస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో చర్చించే అభివృద్ధి పనులు చేపట్టాం

మాట్లాడుతున్న సహకార సంఘం చైర్మన్ గంగాధర్

కథలాపూర్, ఫిబ్రవరి 2: కథలాపూర్ మండలం గంభీర్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో డైరెక్టర్లతో చర్చించి, అభివృద్ధి పనులు చేపట్టామని చైర్మన్ దాసరి గంగాధర్ పేర్కొన్నారు. మండలంలోని గంభీర్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆదివారం ఆయన డైరెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డైరెక్టర్లు సూచించిన అభ్యంతరాలపై సమాధానం చెప్పేందుకు సిద్ధమని చైర్మన్ గంగాధర్ స్పష్టం చేశారు. నిబంధనల మేరకు గంభీర్‌పూర్ గ్రామ శివారులో పెట్రోల్ బంక్ స్థలం ఎంపిక విషయంలో వ్యవహరించామని, కొందరు రాజకీయ స్వార్థం కోసం తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

గోశాల షెడ్డు ప్రారంభం

మారుతీనగర్, ఫిబ్రవరి 2: ఆరపేటలోని శివాలయం ఆవరణలో 45 మంది రూ.11 వేలు, 12 మంది రూ.5116 చొప్పున విరాళాలు సేకరించి నిర్మించిన గోశాల షెడ్డును ఆదివారం వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రారంభించారు. అనంతరం శివాలయంలో గోసేవలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గోశాల సంరక్షకులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

కథలాపూర్, ఫిబ్రవరి 2: కథలాపూర్ మండలం కలికోట గ్రామానికి చెందిన లక్కం పెద్దగంగారాం(47) అప్పులబాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. పెద్దగంగారాంకు రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. దవాఖానల్లో చికిత్స కోసం అప్పులు చేశాడు. అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. శనివారం సాయంత్రం ఇంట్లోంచి బయటకు వెళ్లిన పెద్దగంగారాం గ్రామశివారులోని అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గంగారాం భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 2: గుట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన లాల్చవుల కొమురెల్లి కాలికి శస్త్ర చికిత్స కాగా, ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకుడు బాలముకుందం, తదితరులున్నారు.

నృత్యం చేస్తున్న చిన్నారులు

కనుల పండువగా మహాబృంద నాట్యం

మారుతీనగర్, ఫిబ్రవరి 2: భరత ముని జయంత్యుత్సవాలను పురస్కరించుకొని మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్ మినీ స్టేడియంలో ద్విశత పేరిణి నృత్యోత్సవం ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా మీనాక్షి నృత్య కళా నిలయం నిర్వాహకురాలు శ్రీవాణి ఆధ్వర్యంలో సుమారు 216 మంది చిన్నారులు పేరిణి మహాబృందనాట్యం చేశారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డు కోసం జాతీయ ద్రోణాచార్య అవార్డు గ్రహీత అశోక్‌కుమార్ పర్యవేక్షణలో ఈ పేరిణి మహాబృందనాట్యం నిర్వహించారు. కాగా, వేములవాడ, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లితో పాటు వివిధ ప్రాంతాల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా నృత్యం నేర్చుకున్న కళాకారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా హాజరైన కళాకారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, కాకతీయుల నాటి కళకు చిన్నారులు చేసిన నృత్యప్రదర్శనతో జీవం పోసినట్లయిందన్నారు. నాట్యకళను చిన్నారులకు నేర్పిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, సీనియర్ న్యాయవాది కొమిరెడ్డి కరం, నాట్యాచార్యులు కళాకృష్ణ, రతన్‌కుమార్, మేదిని భుజంగరావు, బొమ్మిడి నరేశ్‌కుమార్, కమిటీ సభ్యులు గంగాధర్, నరేశ్‌కుమార్, పరాంకుశం నర్సయ్య, బాపూజీ, ఖుతుబొద్దీన్, వివిధ నాట్య కళా బృందాల సభ్యులు, కళాకారులు, చిన్నారులు పాల్గొన్నారు.

కరాటే కోచ్‌కు సీపీ అభినందన

కోరుట్ల, ఫిబ్రవరి 2: పట్టణానికి చెందిన ఒకినొవా స్కూల్ ఆఫ్ కరాటే కోచ్ అల్లె రమేశ్ కరీంనగర్‌లో ఇటీవల నిర్వహించిన 3వ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో కరాటే విభాగంలో అఫీషియల్ రెఫరీగా వ్యవహరించారు. కాగా, పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించి, అభినందనలు తెలిపారు. ఇక్కడ ఒలింపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ మన్నన్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

రాయికల్, ఫిబ్రవరి 2: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. రాయికల్ పట్టణంలోని సాడే భీమ్ క్రీడా మైదానంలో రాయికల్ క్రికెట్ లీగ్ సీజన్–3 ముగింపు కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరై విన్నర్, రన్నరప్ జట్లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఎల్ నిర్వాహకులు మ్యాకల రమేశ్, దివాకర్, కొయ్యడ మహిపాల్‌రెడ్డి, ఎలిగేటి అనిల్, రాంరెడ్డి, ధర్మపురి, నాగరాజు, రామ్మూర్తి, యాదగిరి శేఖర్ రావు, వ్యాయామ ఉపాధ్యాయుడు భూమయ్య పాల్గొన్నారు.

సమగ్ర విచారణ చేపడుతాం

సహకార సంఘ సభ్యులతో మాట్లాడుతున్న జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్

- జిల్లా సహకార అధికారి సీహెచ్ మనోజ్ కుమార్
- గంభీర్‌పూర్ సింగిల్ విండో పరిశీలన

జగిత్యాల, ఫిబ్రవరి 2(నమస్తే తెలంగాణ): కథలాపూర్ మండలం గంభీర్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని జిల్లా సహకార అధికారి సీహెచ్ మనోజ్ కుమార్ తెలిపారు. సహకార సంఘం అధ్యక్షుడు పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సంబంధించి భూమి కొనుగోలును వ్యతిరేకిస్తూ, సంఘ సభ్యులు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో సహకార సంఘాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సహకార అధికారి మాట్లాడుతూ, సంఘ పరిధిలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు భూమి కొనుగోలుకు సంబంధించిన అనుమతులు రద్దు చేశామన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి సంఘం అధ్యక్షుడికి చెల్లించిన మొత్తాన్ని తిరిగి వసూలు చేస్తామని చెప్పారు. సంఘ పరిధిలో ఎరువుల విక్రయాలను ప్రారంభించాలని కార్యదర్శిని ఆదేశించారు. పాలకవర్గం వ్యవహారాలపై విచారణ చేస్తామని, రైతులు ఆందోళన విరమించాలని సూచించగా, వారు శాంతించారు. అంతకు ముందు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సత్య ప్రసాద్ ఈ అంశంపై విచారణ జరపాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించారు.

ఆలయ ప్రహరీ నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్

ప్రహరీ నిర్మాణ పనులకు భూమిపూజ

మేడిపల్లి, ఫిబ్రవరి 2: మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయ ప్రహరీ నిర్మాణ పనులకు ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భూమి పూజ చేశారు. అలాగే, పక్కనే గల మార్కండేయ స్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, మేడిపల్లి, భీమారం కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుందారపు జలందర్, మాజీ సర్పంచులు బొంగోని రాజాగౌడ్, అంగడి ఆనంద్‌కుమార్, తేలు నరేశ్, నీరటి మల్లేశం, సాన వెంకటి, కొప్పెర లింగారెడ్డి, ఉరుమడ్ల నర్సయ్య, తోకల నర్సయ్య, నాయకులు నాగరాజు, రావు శ్రీనివాస్‌రావు, గంగారెడ్డి, దామోదర్, వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడిని సత్కరిస్తున్న పాఠశాల నిర్వాహకులు

కోరుట్ల, ఫిబ్రవరి 2: సరస్వతీ శిశు మందిరాలు సంస్కృతీసంప్రదాయాలకు నెలవు అని సరస్వతీ విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేముల ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు, ఆచార్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తున్న పలువురిని నిర్వాహకులు శాలువాలు, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గోల్కొండ నాగరాజు, పూర్వ ప్రధానాచార్యులు బండారు కమలాకర్, ప్రబంధకారిణి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వేముల రవికిరణ్, వనపర్తి చంద్రమోహన్, సహ కార్యదర్శి ఎలిమిల్ల మనోజ్‌కుమార్, కోశాధికారి నీలి శ్రీనివాస్, సభ్యులు శివ ప్రసాద్, అమర్‌నాథ్, సాయి దివ్య, సమితి కార్యదర్శి చెట్‌పల్లి శంకర్, సమితి సభ్యులు మంచాల జగన్, ముదిగొండ రాజేశం, పిస్క రమేశ్, ప్రధానాచార్యుడు గోపు వెంకటేశ్, ఆచార్యులు పాల్గొన్నారు.

వృద్ధుల్లో మనోధైర్యం కల్పించేందుకు సదస్సులు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 2: వృద్ధుల్లో మనోధైర్యం కల్పించేందుకే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వయోవృద్ధుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. మెట్‌పల్లిలోని వయోవృద్ధుల సంఘ కార్యాలయంలో ఆదివారం %వృద్ధుల ఆత్యహత్యల నివారణ–పిల్లల బాధ్యత' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వృద్ధులకు సంఘం తరఫున గుర్తింపు కార్డులు అందజేశారు. అలాగే, వృద్ధుల సంరక్షణ చట్టానికి సంబంధించి ముద్రించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విశ్వనాథం, ప్రకాశ్‌రావు, హన్మంత్ రెడ్డి, బుచ్చిరెడ్డి, కమలాకర్, ప్రభాకర్‌రావు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

గంభీర్‌పూర్ గ్రామస్తుల ధర్నా

రోడ్డుపై ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

కథలాపూర్, ఫిబ్రవరి 2: కథలాపూర్ మండలం తాండ్రాల ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం గంభీర్‌పూర్ గ్రామస్తులు ధర్నా చేపట్టారు. గంభీర్‌పూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం కొనుగోలు చేసిన భూమి విషయంలో రైతులకు అభ్యంతరాలున్నప్పటికీ చైర్మన్ పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. గంభీర్‌పూర్ గ్రామపంచాయతీ వద్ద పెట్రోల్ బంక్ భూమి విషయంలో సమాధానం చెప్పాలని చైర్మన్‌ను కోరితే అక్కడకు రాలేదని, అందుకోసం తాండ్రాల ఎక్స్ రోడ్డు వద్ద ధర్నా చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. కాగా, కోరుట్ల సీఐ సురేశ్‌బాబు, కోరుట్ల, మేడిపల్లి ఎస్ఐలు శ్రీకాంత్, శ్యాంరాజ్ వచ్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

వేర్వేరు ఘటనల్లో పలువురిపై కేసు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 2: చల్లటి నీళ్ల బాటిల్ ఇవ్వలేదని కూల్‌డ్రింక్స్ దుకాణంలో పనిచేస్తున్న యువకుడిపై దాడి చేసిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నిరంజన్‌రెడ్డి ఆదివారం తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలోని కళానగర్‌కు చెందిన ఇంతియాజ్ స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలోని కూల్‌డ్రింక్స్ షాపులో పనిచేస్తున్నాడు. గత నెల 25న మధ్యాహ్నం ఆరపేటకు చెందిన బాలు తన ముగ్గురు స్నేహితులతో కలిసి దుకాణానికి వచ్చి, వాటర్ బాటిల్ అడుగగానే ఇచ్చాడు. చల్లటి బాటిల్ ఇవ్వకుండా వేరేది ఇస్తవా అంటూ దాడి చేశారు. దీంతో ఇంతియాజ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు బాలు, ఈశ్వర్, తరుణ్, కిశోర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

మెట్‌పల్లి, ఫిబ్రవరి 2: మెట్‌పల్లి పట్టణ శివారులోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో కారులో ఉన్న ముగ్గురిపై దాడికి పాల్పడిన మేడిపల్లికి చెందిన నరేందర్, వంశీ, మెట్‌పల్లికి చెందిన రోషణ్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ నిరంజన్‌రెడ్డి ఆదివారం తెలిపారు. పట్టణంలోని గాజులపేటకు చెందిన షేక్‌రషీద్ తన టిప్పర్లకు డీజిల్ నింపించేందుకు శనివారం హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్దకు కారులో కుంచెపు లింబాద్రి, సయ్యద్ కమల్‌తో కలిసి వెళ్లారు. బంక్ బయట కారులో వేచి ఉండగా ద్విచక్రవాహనంపై ముగ్గురు యువకులు వచ్చి తమ బైక్‌కు టక్కర్ ఇస్తవా అంటూ దుర్భషలాడుతూ దాడికి పాల్పడ్డారు. దాడిలో రషీద్, లింబాద్రి, కమల్‌కు గాయాలయ్యాయి. రషీద్ ఫిర్యాదు మేరకు దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సారంగాపూర్, ఫిబ్రవరి 2: బీర్‌పూర్ మాజీ ఉప సర్పంచ్ బైరవేని ఆంజనేయులు ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబాన్ని ఆదివారం ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు, మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ సాగి సత్యంరావు, ఆలయ మాజీ చైర్మన్ సామ్రాట్ గౌడ్, మాజీ సర్పంచ్ మోత్కురి ప్రసాద్ గౌడ్, నారాయణ రావు, నాయకులు పరామర్శించారు.

సంఘాలు-కార్యవర్గం

సారంగాపూర్: ఎన్నికైన మున్నూరుకాపు సంఘం సభ్యులు

సారంగాపూర్, ఫిబ్రవరి 2: మండలంలోని పోతారం గ్రామంలో ఆదివారం మున్నూరుకాపు వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్యాల గంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కటకం సతీశ్, ప్రధాన కార్యదర్శిగా రంగ సత్తయ్య, కోశాధికారిగా రౌతు రమేశ్, పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సలహాదారు ఐలయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కోరుట్లలో..

ఎన్నికైన ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

కోరుట్ల, ఫిబ్రవరి 2: పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కస్తూరి భూమేశ్వర్, అధ్యక్షుడిగా కటుకం రవీందర్, ఉపాధ్యక్షుడిగా అజీజ్, ప్రధాన కార్యదర్శిగా అన్నం ఓంకారేశ్వర్, సహాయ కార్యదర్శిగా నల్ల శ్రీనివాస్, కోశాధికారిగా సామల్ల సురేశ్, ముఖ్య సలహాదారులుగా మిట్టపల్లి రాజశేఖర్, సలీం, పూదరి రవి, ముల్క ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా శివ, రవి, నారాయణ, అకీర్, జునేద్, ముజీబ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ దీపక్‌రెడ్డి

మేడిపల్లి, ఫిబ్రవరి 2: మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో జగిత్యాల పట్టణానికి చెందిన శాంతి పిల్లల దవాఖాన యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 200 మంది పిల్లలకు డాక్టర్ కళ్లెం దీపక్‌రెడ్డి వివిధ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ సురకంటి విజయ, ఎస్ఎన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నూతిపెల్లి శంకర్, ఆర్ఎంపీ, పీఎంపీలు గడ్డం జగదీశ్వర్‌రెడ్డి, మాజీద్, భీమరాజు, రమేశ్, సంజీవ్, ప్రసాద్, గంగాధర్, నాయకుడు తీపిరెడ్డి లింగన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తాం

జగిత్యాల, ఫిబ్రవరి 2: వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు జగిత్యాల ఎస్ఈ సాలియా నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ ఇంటర్ లింక్‌లైన్ వ్యవస్థ అనేది ఒక 33/11కేవీ సబ్ స్టేషన్ నుంచి మరో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు, ఇదే విధంగా 33కేవీ లైన్ నుంచి మరో 33కేవీ లైన్‌కు మధ్య అనుసంధానంగా ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా చేయడానికి సులువుగా ఉంటుందన్నారు. దీంతో వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసే వీలు ఉంటుందని పేర్కొన్నారు. జగిత్యాల సర్కిల్ పరిధిలోని 117 33/11 కేవీ సబ్ స్టేషన్లలో, 19 33 కేవీ లైన్లలో ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థను చేపట్టినట్లు తెలిపారు. మరో రెండు 33/11కేవీ సబ్ స్టేషన్లు, 133 కేవీ లైన్‌ను గుర్తించి వాటికి కూడా ఏర్పాటు చేయడానికి తగిన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు.

పుస్తె, మట్టెలు అందజేత

మెట్‌పల్లి, ఫిబ్రవరి 2: పట్టణంలోని ఇంద్రనగర్‌కు చెందిన పేద యువతి రమ్య వివాహం నిశ్చయమైంది. కాగా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఆదివారం పుస్తె, మట్టెలు, పట్టుచీర అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్, ఎంవైఏ నాయకుడు బర్ల లక్ష్మణ్, ట్రస్టు సభ్యులు చిలమంతుల మహేశ్, మధు, బాజోజి చారి, కమటం రామ్‌కుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీడీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా శాంత

మల్యాల, ఫిబ్రవరి 2: బీడీ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మల్యాలకు చెందిన కొక్కుల శాంతను ఆదివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి సుతారి రాములు నియమించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకుడు ముక్రం, తదితరులు పాల్గొన్నారు.

'విజయవంతం చేయాలి'

కోరుట్ల, ఫిబ్రవరి 2: హైదరాబాద్‌లో ఈనెల 7న నిర్వహించే 'లక్ష డప్పులు–వెయ్యి గొంతుకల' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనతడుపుల అంజయ్య తెలిపారు. మండలంలోని కల్లూరులో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. లక్ష డప్పులు– వెయ్యి గొంతుకల కార్యక్రమానికి మాదిగలు, ఉపకులాలు, డప్పు కళాకారులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డప్పు కళాకారులతో కలిసి డప్పులు వాయించారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, రాకేశ్, రాజేశ్, మహా తేజ, అజయ్, రాజన్న, శంకర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి/పెగడపల్లి/మల్యాల(కొడిమ్యాల), ఫిబ్రవరి 2: హైదరాబాద్‌లో ఈనెల 7న నిర్వహించే 'లక్ష డప్పులు–వెయ్యి గొంతుకల' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ధర్మపురి పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ధర్మపురిలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుముల లక్ష్మణ్, పారుపెల్లి రాజమల్లయ్య, అ